AUM SRI SAI RAM

SRI SATHYA SAI SEVA ORGANISATIONS
TELANGANA

P Venkat Rao
State President

: 9000 511 567
: saipvrao246@gmail.com

ఓం శ్రీ సాయిరాం

అఖిల భారత అధ్యక్షుల వారి సర్క్యులర్ . 33

శ్రీ సత్యసాయి జాతీయ ప్రతిభా సమూహము (Sri Sathya Sai National Talent Pool) :

శ్రీ సత్యసాయి జాతీయ ప్రతిభా సమూహము (Talent pool) ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత గురించి అఖిల భారత సమావేశములో ప్రస్తావించడం జరిగింది. ఇది రెండు ప్రధాన ఉద్దేశ్యములతో ప్రతిపాదించ బడినది.

1) శ్రీ సత్యసాయి సేవా సంస్థల లోని ప్రతిభ, నైపుణ్యం గల singers/musicians/ aarrangers/composers (గాయకులు/సంగీత విద్వాంసులు / నిర్వాహకులు/ వాయిద్య సహకారం/ పాటల రచయితలు) వారిని గుర్తించడం

2) ప్రశాంతి నిలయం లో స్వామి దివ్య సన్నిధిలో / భారత దేశంలోని ఇతర ప్రాంతములలో వీరికి గ్రూప్ గా లేదా వ్యక్తిగతంగా వారి వారి నైపుణ్యం, ప్రతిభను ప్రదర్శించు అవకాశములు కల్పించుట

శ్రీ సత్యసాయి సేవా సంస్థల సభ్యులు మరియు సంగీతము, తత్ అనుబంధ విశేష నైపుణ్యం , ప్రతిభ గల శ్రీ శ్రవణం (ఆస్కార్ అవార్డ్ గ్రహీత), శ్రీ గిరీష్ ఆత్రే (ముంబాయి), శ్రీ కౌశిక్ (కోల్కతా నుండి ప్రముఖ సంగీత విద్వాంసులు, రచయిత) గార్లను ఈ కార్యక్రమంలో నాయకత్వం వహించి, ముందుండి నడిపించ వలసిందనీ నేను కోరినాను.

ఈ అవకాశం కేవలం శ్రీ సత్యసాయి సేవా సంస్థల సభ్యులకు మాత్రమే (వయో పరిమితి 18 నుండి 40 సంవత్సరములు).

లాక్ డౌన్ నేపథ్యంలో చాలా మంది యువకులు ఇంటిలో, అదీ కూడా సమయాన్ని కేటాయించేలా ఉన్నారు కాబట్టి, ఈ కార్యక్రమం ప్రారంభించుటకు ఇది సరియైన సమయం.

దీనిలో రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు ఆసక్తి గల వారు
https://ssssoindia.org/music-talent-pool/
అను లింక్ ద్వారా తమ వ్యక్తిగత వివరములు, నైపుణ్యము, ప్రతిభ ప్రదర్శించు ఒక చిన్న క్లిప్ అప్ లోడ్ చేయవలెను. ( Your personal details and a clip of your talent need to upload for screening through this link).

ప్రారంభ స్క్రీనింగ్ లో ఎంపిక చేయబడిన వారందరు, రాష్ట్ర స్థాయిలో నైపుణ్యం కల న్యాయ నిర్ణేతల సమక్షంలో తిరిగి తమ ప్రతిభను, నైపుణ్యాన్ని ప్రదర్శించ వలసి ఉంటుంది.
చివరగా, ప్రశాంతి నిలయం లో ఫైనల్ ఆడిషన్స్ నిర్వహించ బడుతాయి. (తేదీలు త్వరలో తెలియ పరచ బడతాయి).

రాష్ట్ర అధ్యక్షులు చేయవలసినవి :

1) రాష్ట్రంలో తత్ సంబంధిత ప్రతిభ, నైపుణ్యం కల ముగ్గురు లేదా నలుగురితో ఒక రాష్ట్ర టీమ్ ఏర్పాటు చేయ వలెను. వీరిలో గాయకులు, సంగీత విద్వాంసులు ఉండేలా చూసుకోవ లెను.
వీరిలో ఒకరిని కో ఆర్డినేటర్ గా నియమించి, వారి పేరు, ఫోన్, ఈ- మెయిల్ తెలియ పరచ గలరు.
2) ఇవ్వబడిన టీసర్ ( Teaser) ను అందరూ జిల్లా అధ్యక్షులకు పంపించి, ప్రతి సమితికి, భజన మండలికి చేరేలా చూడవలెను.
3)
నైపుణ్యం గల ప్రతి వారూ గుర్తింప బడెలా , పాల్గొనేలా రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర యూత్ కో ఆర్డినేటర్ లు బాధ్యత తీసుకొని అన్ని జిల్లాలలో, అన్ని సమితి కన్వీనర్లతో మాట్లాడవలెను.
4) ఈ అవకాశం శ్రీ సత్యసాయి సేవా సంస్థల సభ్యులకు మాత్రమే.
5) రాష్ట్ర అధ్యక్షులు కాలానుగుణంగా ఈ నిర్వహణను సమీక్షించాలని మనవి.

https://youtu.be/SoDxcymKOzw
ద్వారా టీసర్ అందరితో పంచుకోండి.

సందేహములు, వివరములకు
sssmtp@ssssoindia.org

సదా సాయి సేవలో,
నిమేశ్ పాండ్య,

అఖిల భారత అధ్యక్షులు.